ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో ప్రారంభించాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర - నర్సీపట్నం : వలసలు, కరువు నివారణకు ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో ప్రారంభించి, కష్ట జీవులను ఆదుకోవాలనిఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామానాయుడు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే గ్రామీణ కష్టజీవుల ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం పౌరులకు పనిచేసే హక్కుకు అనుగుణంగా పని కల్పనను చట్టబద్ధం చేస్తూ 2005లో కమ్యూనిస్టుల మద్దతుతో ఏర్పాటైన ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. దీని ప్రకారం వలసలు కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణం ప్రతి గ్రామంలో ప్రారంభించాలని, ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో 240000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, పని ప్రదేశంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగాలంటే మేటీల వ్యవస్థను కొనసాగించాలని, వారికి పని భారం కాకుండా ఇచ్చే కమిషన్ పెంచాలని, ఉపాధి హామీ పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగ భద్రత కల్పించి వారిపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు.రాష్ట్ర సమితి సభ్యురాలు చింతలపూడి విజయలక్ష్మి, చోడే శ్రీనివాస్ చౌదరి, రైతుసంఘం నాయకులు గొల్లు గురుబాబు, రాజారామ్ ,మోహన్ రాయ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : అర్హత ఉండి ఇప్పటి వరకు లబ్ధి పొందని వారికి ప్రభుత్వ పథకాల లబ్ధిచేకూర్చేలా చేయడం వికసిత భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు. శని వారం సాయంత్రం నగరపాలక సంస్థ, జోన్-2 జోడిగుళ్లపాలెంలో ఏర్పాటు చేసిన వికసిత భారత సంకల్ప యాత్ర కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అశ్వనీ వైష్ణవ్ మాట్లా డుతూ వికసిత భారత సంకల్పయాత్ర రథాన్ని ఇక్కడ నుండి ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. గత 9 సంవత్సరాలలో భారత దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి గ్రామంలో రహదారులు, మరుగుదొడ్లు, కరెంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు అనేక పథకాల ద్వారా గ్యాస్ సిలిండర్లు, టిట్ కో ఇళ్లు, ఉచిత ఆహార దాన్యాల పంపిణీ , ఆయూష్మాన్ భారత్ ద్వారా 5 లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ ఇంకా అనేక పథకాలు ప్రజలకు చేరుతుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎవరికి లబ్ధిచేకూరలేదో అటువంటి వారిని గుర్తించి భారత సంకల్పయాత్ర ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా నెలకు 5 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరుగు తుంద న్నారు. ముందుగా ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖ అర్బన్ ఏరియాలో నేడు వికసిత భారత సంకల్ప యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. 80 ప్రదేశాలను గుర్తించి రోజుకు రెండు ప్రదే శాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, అదే విదంగా ప్రజల నుండి ప్రభుత్వ పథకాలపై ప్రజా బిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు అర్హత ఉండి లబ్ధి పొందని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగు తుంద న్నారు. ముందుగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ 1) ఏకో వైజాగ్ ప్లాస్టిక్ విని యోగం పై అవగాహన 2) మలేరియా డెంగ్యూ వ్యాదుల నియత్రణ పై అవగాహన 3) జన ఔషిద కేంద్రం, జనరిక్ మందులు, 4) పి.యం .స్వానిధి 5) పోషణ్ అభియాన్, 6) ఆయూష్మాన్ భారత్, 7) ఆధార కేంద్రం 8) పి.యం .యు వై ఉజ్వల్ స్టాల్ లను మంత్రి సందర్శించారు. 2024 మన సంకల్పం వికసిత భారత్ కేలండరును మరియు బ్రోచర్ ఆవిష్క రించారు. అనంతరం బాక్సింగ్ రంగంలో అర్జున అవార్డు గ్రహిత జయరామిరెడ్డిని సత్కరించారు. కార్యక్రమం అనంతరం మంత్రి వర్యులు అశ్వనీ వైష్ణవ్ను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లి ఖార్జున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు జి.వి.ఎల్ నర్సింహరావు, జి.వి.ఎం.సి కమి షనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, రైల్వే డి.ఆర్.ఎం సౌరబ్ ప్రసాద్, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆవిష్కరణలు వేదికగా భారత్ నిలవాలి

- మన దేశం నుంచి నోబెల్ సాధించే వారి సంఖ్య పెరగాలి
- పరిశోధన రంగానికి పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉంది
- టాటాసన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదికగా భారత దేశం నివాల్సిన అవసరం ఉందని టాటాసన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. శనివారం బీచ్రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించిన ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమ్మేళనం వేవ్స్ 2023లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం నుంచి నోబెల్ బహుమతులు సాదించే వారి సంఖ్య పెరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పరిశోధన రంగానికి పెట్టుబడులు మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మన సమస్యలు ప్రత్యేకమని, మనం చూపే పరిష్కారాలు దేశానికే కాకుండా ప్రపంచానికి దోహదపడుతున్నాయన్నారు. దేశంలో వనరులు ప్రజలందరికీ సమానంగా అందుబాటులో ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రాథమిక వైద్య, విద్య అందరికీ చేరువ కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మహిళలు ఉద్యోగ రంగంలో మరింత ఎక్కువ మంది అడుగిడాలని సూచించారు. ప్రజల తలసరి ఆదాయంలో ఉన్న వ్యత్యాసాలు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ని గణనీయంగా అభివృద్ధి చేసి దేశంలోని 1.4 బిలియన్ల ప్రజలకు చేరువ చేసిందన్నారు. ఆధార్, డిజిటల్ పేమెంట్ విధానం, వాక్సినేషన్లో ఉపయోగించిన డిజిటల్ ప్రక్రియలు ఉదాహరణలుగా నిలుస్తాయన్నారు. కోవిడ్ పాండమిక్ ప్రతీ వ్యక్తి తన ఆరోగ్యంపై దృష్టి సారించే విధంగా చేసిందన్నారు. ఘనమైన చరిత్ర నుంచి ఏయూ మరింత స్ఫూర్తిని పొందాలన్నారు. ఏయూ ఇతర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలవాలన్నారు. సర్వేపల్లి, సి.వి రామన్ వంటి మహనీయులు నడయాడిన ఈ ప్రదేశానికి రావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. పూర్వ విద్యార్థులతో బలమైన అనుబంధం కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. పూర్వవిద్యార్థులు, విశ్వవిద్యాలయం, విశ్వవిద్యాలయాలు - పరిశ్రమలు, వర్సిటీలోని విభిన్న విభాగాలు సమిష్టిగా పనిచేయడం ఎంతో అవసరమన్నారు. అనంతరం ఏయూ ఐపిఆర్-టిడిఆర్ హబ్ను వర్చువల్గా వేదికపైనుంచి ప్రారంభించారు. పూర్వవిద్యార్థులు, వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలను ఏయూ పూర్వవిద్యార్థుల సంగం చైర్మన్ డాక్టర్ ఇ.శంకర రావు అడగ్గా వాటికి నటరాజన్ చంద్రశేఖరన్ సమాధానమిచ్చారు. కార్యక్రమంలో ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం చైర్మన్ డాక్టర్ ఇ.శంకర రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కె.కుమార్ రాజ, ఏ.మన్మోహన్, సంయుక్త కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపొందించాలి

విశాలాంధ్ర - రావికమతం : ఓటర్ల నమోదు కార్య క్రమంలో భాగంగా అందిన దర ఖాస్తులన్నీ నిర్దేశించిన గడు వులోగా విచారణ పూర్తి చేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రమీల గాంధీ ఆదేశించారు తాసిల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని పోలింగ్ బూత్ల వద్ద ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా 3 వేల వరకు దరఖాస్తులు అందయన్నారు వీటిని నిర్ధారిం చేందుకు నియమించిన సిబ్బంది దరఖాస్తుదారుల ఇంటికి నేరుగా వెళ్లి విచారణ జరిపి సక్రమమైన వాటిని తాసిల్దార్ కు సిఫార్స్ చేయాలన్నారు ఎన్నిక నిబంధనలు అనుగుణంగా లేని దరఖాస్తులను తిరస్కరించి లని తెలిపారు దర ఖాస్తులు తిరస్కరణకు కారణాలను కూడ దరఖాస్తు దారులకు వివరించాలని ఆమె తెలిపారు చనిపోయిన వ్యక్తుల ఓట్లును తొలగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.రవికిరణ్ తాసిల్దార్ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జోన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు ప్రధాన సమస్య : రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఎంపి జి వి ఎల్ నరసింహం, డి ఆర్ ఎం సౌరబ్ ప్రసాద్ తో కలసి దర్శించుకున్నారు. వీరికి కార్య నిర్వహణా ధికారి ఎస్ శ్రీనివాస మూర్తి ఘనస్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనానంతరం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పునారాభివృద్ధి లో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఎంపి జీవిఎల్ నరసింహం, డి ఆర్ ఎం సౌరబ్ ప్రసాద్ తో కలసి సింహా చలం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను అశ్విని వైష్ణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాచలం రైల్వే స్టేషన్ను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 19.8 కోట్ల తో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునరాభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు. ఒరిస్సా, కంటకాపల్లి లో జరిగిన రైల్వే ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణమన్నారు. రైల్వే జోన్ కార్యాలయం ఏర్పాటుకు భూమి కేటాయింపు ప్రధాన సమస్య అని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని భూమి కేటాయిస్తే వెంటనే నిర్మాణాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 52 ఎకరాల భూమి అవసరం అవుతుందని గుర్తించామని అందుకు గాను 106 కోట్ల రూపాయల నిధులు సిద్ధంగా ఉంచామన్నారు. భూమి కేటాయింపు విషయంలో జాప్యం జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా ఉత్తరాంధ్రలో 16 రైల్వే స్టేషన్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ లో రైల్వే అభివృద్ధి కోసం 8వేల 406కోట్లు కేటాయిం చామని రైల్వే శాఖ వరంగా రాజకీయాలుతో సంభంధం లేకుండా పనులు చేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో ప్రధాన పండగైన సంక్రాంతికి దేశ నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఆంధ్రాకు ప్రయాణికులు వస్తుంటారని దీనికి సంబంధించి ప్రత్యేక రైలుని నడి పించాలని రైల్వే మంత్రి ని జీవీఎల్ కోరారు, అలాగే పెందుర్తి రైల్వే స్టేషన్ ప్రయాణీకులకు అందుబాటులో లేదని దీనిపై దృష్టి పెట్టాలని మంత్రి ని విలేఖరి అడగడంతో వెంటనే డి ఆర్ ఎం ను పిలిచి సమస్యను నా దృష్టికి తేవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, బీజేపీ నాయకులు, రైల్వే అధికారలు పాల్గొన్నారు.

వైసీపీ జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ల నియామకం

విశాలాంధ్ర - అనంతగిరి : వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్గా భీమవరపు గంగులు, నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకపు ఉత్త ర్వులు వెలు వడ్డాయి. అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం శివలింగపురం గ్రామానికి చెందిన భీమవరపు గంగులను నియమించారు. ఈ సందర్భంగా గంగులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీ గుర్తిస్తుందని మరింత కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు.

టై కూన్ హోటల్ జంక్షన్ రహదారిని ప్రజలకు అందించాలి

విశా లాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో ప్రధానమైన టైకూన్ జంక్షన్ ను సొంత జాగీరుగా మార్చు కున్న ఎంపీ ఎమ్.వి.వి. సత్య నారాయణ దారుణం మని, జనసేన 22 వార్డు కార్పొరేటర్ పీతలు మూర్తి యాదవ్ టైకుం జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైకి మాత్రం ట్రాఫిక్ క్రమబద్దీకర కోసమని వంక చూపి, అధికారం వినియోగించి పోలీసులతో సిరిపురం నుంచి వీఐపి రోడ్ లోకి రాకపోకలకు అడ్డు కలిగించిన వైనం పై సుమారు ఐదు నెలలుగా విశాఖ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఆశీలుమెట్ట జంక్షన్లో వాహనాల రద్దీ పెరిగిపోయిందన్నారు. టైకూన్ జంక్షన్ లో డివైడర్ మూసివేతకు నిరసనగా ధర్నాకు పిలుపు నిచ్చిన జనసేన నేత పీతల మూర్తి యాదవ్ని నివాసం వద్ద అదుపులోకి తీసుకొని ఎమ్.వి.పి పోలీస్టేషన్కు తరలించేందుకు యత్నం చేశారు.

పంట నష్ట పొలాలను పరిశీలన

విశాలాంధ్ర - భీమిలి : పంట నష్ట పొలాలను పరిశీలించిన ఎంపీపీ భీమిలి మండలం మజ్జిపేట పంచాయతీ పరిధిలో మిచౌంగ్ తుఫాన్ ఉధృత ప్రభావం కారణంగా నీటి మునిగి నష్ట పోయిన పంట పొలాలను పరిశీలిచిన ఎంపీపీ దంతులూరి వాసురాజు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అంతేగా చూస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను గారు, మజ్జిపేట సర్పంచ్ మజ్జి సూరినాయుడు, మజ్జిపేట ఎంపీటీసీ మజ్జి శ్రీను, దాకమర్రి ఎంపీటీసీ చెల్లూరి నగేష్ బాబు,టి నగరపాలెం ఎంపీటీసీ పల్లా సన్యాసిరావు కన్వీనర్ రాజగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ విజినిగిరిపాలెం, సింహాచలం, తెదేపా నాయకులు సతివాడ శంకరరావు రాష్ట్ర అధికార ప్రతినిధి (వై) ,జయచంద్రారెడ్డి, సిరిపురపు పిడినాయుడు ఇటీవల వచ్చిన తుఫానుకు పంటపొలాల్లో వరి పంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నీటమునిగిన పంటల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉందని, నష్టం మరింత ఎకువగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నా రన్నారు. దుక్కి, దమ్ము, నాటు కూలీ, యూరియా తదితరాలను లెక్కిస్తే ఏకరానికి రైతులు ఇప్పటిదాకా కనీసం రూ.12 వేలకు పైగా ఖర్చు చేశారన్నారు. వీరిని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు.

జనసేన నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

విశాలాంధ్ర - పరవాడ : అధికార పార్టీ ఎంపీ రియల్ భవనాల నిర్మాణం కోసం ప్రజలు ఇబ్బంది పడేలా రహదారిని మూసి వేయడాన్ని నిరసి స్తూ విశాఖలోని టైకూన్ హోటల్ కూడలి వద్ద జనసేన నాయకులు చేపట్టిన నిరసనలో ఆ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన తీరును పెందుర్తి జనసేన పార్టీ నాయకురాలు గొన్న రమాదేవి ఖండించారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో కనీసం నిరసన తెలుపుకునే స్వేచ్ఛను కూడా ఈ వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. వైసీపీ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న జనసేన పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. భవిష్యత్తులో తమకు ఎలాగూ అధికారం దక్కదన్న ఉద్దే శంతోనే ఆ పార్టీ నాయకులు ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు దిగుతున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, అధికార పార్టీ నేతలు చేస్తున్న అరాచకాలన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఈర్లే

విశాలాంధ్ర - చోడవరం (అనకాపల్లి జిల్లా) : కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు శనివారం విశాఖపట్నం వచ్చిన కేంద్ర రైల్వే మంత్రి గారు అశ్విని వైష్ణవి ను రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మీడియా ప్యానలిస్టు ఈర్లే శ్రీరామ మూర్తి కలసి వినతి పత్రం అందజేశారు. మీడియాతో ఈర్లే మాట్లాడుతూ అనకాపల్లి నుండి కొత్తవలస వయా సబ్బవరం 50 కిలోమీటర్లు కొత్త రైల్వే లైను 15 సంవత్సరాల క్రిందట డి.పి.ఆర్ తయారు అయినదని, అది రైల్వే బోర్డు వద్ద మంజూరు కొరకు పెండింగ్లో ఉన్నదన్నారు. విశాఖ జివిఎంసి విస్తరించి ఉన్నందున, రైల్వే లైన్ మంజూరు చేసినచో రాకపోకలకు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అని మంత్రిని కోరామన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు, ఫైలు పై తగు చర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిందిగా మంత్రిగారు మౌలిక ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి రాజు తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గాజువాక : జిప్సా ఆధ్వర్యంలో శనివారం గాజువాకలోని ప్రైవేట్ పాఠశాలలలో చదువుచున్న 10వ తరగతి విద్యార్థులకు స్థానికి టియన్ఆర్ ఫంక్షన్ హాల్లో పబ్లిక్ పరీక్షలు పై లిఅవగాహన సదస్సులి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక యమ్ యల్ ఏటి.నాగిరెడ్డి పాల్గొని విధ్యార్థులందరూ కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లితండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని కోరి, అభినందించారు. మరో ముఖ్య అతిధి జిల్లా ఉప విద్యాశాఖాధికారి గౌరీ శంకర రావు పాల్గొని విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు పై అవగాహన కల్పించారు. మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు ఎలా సంపాదించుకోవాలో సూచిస్తూ ఏఏ పాఠ్యాంశాలు ఎలా చదవాలి, జవాబులు ఎంత సమయంలో ఎలా రాయాలి మొదలగు అంశాలు వివరించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణు కళ్యాన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలనీ, జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధనకై కృషి చేయాలనీ, తల్లిదండ్రులు మీపై కొండంత ఆశలు పెట్టుకొని, మీకై రాత్రి పగలు కష్టబడుతున్నారనీ మీరు ఉన్నత స్థాయికి చేరుకొని వారికి ఆనందాన్ని పంచాలని విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో సుమారు 80 వివిధ పాఠశాలల నుండి 1000 మంది విద్యార్థులు వరకు పాల్గొన్నారు. జిప్సా అధ్యక్షుడు పాలవలస భాస్కరరావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాసరావు, వాసుదేవ రావు, మురళీ, జగన్, నాయుడు, కుమార్, విజయ్ బాబురావు తదితర సుమారు 50 మంది వివిధ పాఠశాలల కరెస్పా డెంట్స్లతో పాటు విశ్వ జూనియర్ కాలేజి జనార్ధనరావు, బేహారా పాలిటెక్నిక్ చైతన్య పాల్గొన్నారు.

మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకం
ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన అంబేద్కర్ భవనం 40 వసంతాల (రూబీ జూబ్లీ) వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శంగా నిలిచింది అన్నారు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి మారుమూల గ్రామం నుంచి ప్రపంచ స్థాయి మేథావి గా ఎదిగారన్నారు. ఆయన జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత పక్షపాతి అని, ఎస్సీ ఎస్టీల పట్ల ఎంతో ఆదరణ చూపిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంబేద్కర్ భవనం అభివృద్ధికి నిధులు కేటాయించానని, ఇంకా అవసరమైన మేరకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ (ఏఎంసీ) ప్రధాన కార్యదర్శి జేవి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాయక రావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళు గడుస్తున్నా దళితుల స్థితిగతుల్లో మార్పు రాలేదన్నారు. రాజ్యాంగ హక్కులు పొందెందుకు అందరూ సమిష్టిగా పోరాడాలి అన్నారు. ఏ ఎం ఎస్ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు పునాది తెలిపారు. దళితులు బలమైన శక్తిగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అర్జున , కేజీహెచ్ సూపరెండెంట్ అశోక్ కుమార్, కార్పొరేటర్లు రొయ్యి వెంకటరమణ, ఎజే. స్టాలిన్ ,మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావు, మైనార్టీ సంఘం నాయకులు ఐఎం అహ్మద్, డాక్టర్ మాటూరి శ్రీనివాస్,ఆర్పిఐ రాష్ట్ర కార్యదర్శి ఇంటి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దురాచారాల నిర్మూలనకు మానవ హక్కులు అవసరం

విశాలాంధ్ర - మల్కాపురం : సమాజంలో దురాచారాలైన వరకట్నం, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా తదితర సమస్యల పరిష్కారానికి మానవ హక్కులు ఎంతో అవసరం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం మరియు రాజనీతి శాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ - వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి, ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వడానికి, మూఢ నమ్మకాల నిర్మూలనకు మానవహక్కులు ఎంతో అవసరం అని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి మాట్లాడుతూ- 1948లో ఐక్యరాజ్యసమితి చేసిన మానవ హక్కుల అంతర్జాతీయ ప్రకటన ప్రపంచ రూపురేఖలను మార్చిందని, ఇందులోని 30 ఆర్టికల్స్ రకరకాల హక్కులను గురించి తెలియజేస్తు న్నాయని, భారత దేశంలోని ప్రాథమిక హక్కులకు అవే మూలాధారమని అన్నారు. అనంతరం వివిధ రకాల హక్కులపై, వాటికి భంగం కలిగిస్తున్న అంశాలపై మరియు ఆ హక్కుల సాధనకు తీసుకోవలసిన చర్యలపై చర్చ జరిగింది. సమావేశంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ఐటి కళాశాలలో మహిళ సాధికారిత కార్యక్రమం

విశాలాంధ్ర - అనందపురం : మండలం సొంటీయములో గల ఎన్ఎస్ఆర్ఐటి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ (మహిళా సాధికారిక) ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళల స్వీయ రక్షణ మరియు అత్యవసర పరిస్థితులలో మహిళలు తమపై జరుగుతున్న లైంగిక వేదింపులను ఎలా ఎదుర్కోవాలి అనే అంశం పై డిసెంబర్ 4 నుంచి 9 వరకు వివిధ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డైరక్టర్, ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రతి మహిళా విద్యార్థిని కి ఈ కార్యక్రమం ద్వారా ఇటువంటి విషయాలపై పూర్తి అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి.మిను భూషణ్ కోట, దువ్వాడ మహిళా పోలీస్ గారిని కళాశాల యాజమాన్యం సత్కరించింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.రాజ మురుగదాస్ డైరెక్టర్, డాక్టర్ ఎస్.శంభు ప్రసాద్ ప్రిన్సిపల్, వుమెన్ ఎంపవర్మేంట్ సెల్ హెడ్ డాక్టర్ మాధవి, మెంబర్, డాక్టర్ ప్రశాంతి, ఎన్ఎస్ఎస్ టీమ్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీలో 70 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ, మల్లంపాలెం గ్రామాలకు చెందిన 70 కుటుంబాలు టిడిపి, జనసేన పార్టీని వదిలి వైసిపిలో చేరారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నాయకత్వంలో చౌడువాడ పంచాయతీని సమిష్టిగా అభివృధి చేసు కుంటామని, మంచి నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నామని నూత నంగా చేరిన వారు తెలిపారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నిస్వార్థమైన రాజకీయ సేవ చేయాలని, నిత్యం ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ప్రజలు అవసరాలు తెలుసుకుని మాడు గుల నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలన్నదే నా ఆకాంక్ష అని అన్నారు. సీఎం జగన్ సారథ్యంలో వైసీపీ పార్టీ ద్వారా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించడానికి ఏకతాటి పైకి రావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. విశాఖ డైట్కరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలకు చెందిన 90 మంది కార్యకర్తలను తారువలోని క్యాంప్ కార్యాలయంలో ఉప ముఖ్య మంత్రి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుమార సోమునాయుడు, కుమార వెంకటరమణ, మోదునాయుడు కనకారావు, ఎర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అన్ని నియోజకవర్గాల్లో పోటీ
పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వరూప్



విశాలాంధ్ర - పాయకరావుపేట : రానున్న ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పోటీ చేస్తుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. పార్టీ జిల్లా కమిటి సమావేశం జరిగింది. ఈసమావేశంలో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగ బద్ధంగా కల్పించిన 18 రకాల సంక్షేమ పథకాలు, హక్కులు, అవకాశాలు దెబ్బతీసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వానికి వైసీపీ, టిడిపి, జనసేన పార్టీ అధ్యక్షులు దాసోహం అయ్యారని విమర్శించారు. ప్రత్యేక హెూదాకు నిధులు కేటాయించకపోవడం, అమరావతి రాజధానికి ఆర్థిక నిధులు కేటాయించకపోవడం, పారిశ్రామిక ప్యాకేజీలు ప్రకటించకపోవడం, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం పై మూడు పార్టీలు పోరాటాలు చేయడం లేదు సరికదా నోరు మెదపడం లేదన్నారు. తుఫాను ప్రభావంతో వ్యవసాయ రంగం, రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షలు చేపట్టాలని కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోనా శంకర్, డిప్యూటి కన్వీనర్ ఎం.సంతోష్కుమార్, జిల్లా అధ్యక్షుడు దువ్వాడ దావీదు, వర్కింగ్ ప్రెసిడెంటు కిదారి మల్లేశ్వరరావు, చిరుకూరి రమణ, జక్కల సూరిబాబు, చిరుకూరి అర్జున్రావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న స్వాములు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : మండలంలోని మదుతూరు గ్రామంలో నివాసం ఉంటున్న పట్నాల సత్యవతి ఇల్లు ఇటీవల తుఫాన్కి కురిసిన వర్షాలు వలన కూలిపోయింది. నిరుపేదలైన వారి దీనస్థితిని చూసి అయ్యప్ప స్వాములు దాతృత్వం చాటుకున్నారు. శనివారం మదుతురు గ్రామానికి చెందిన పీఠం స్వాములు పట్నాల సత్యవతి కుటుంబ సభ్యులకు రూ. 16 వేలు నగదు అందజేశారు. అయ్యప్ప స్వాములకు భక్తితత్వంతో పాటు మానవత్వం కూడా ఉందని చాటుకున్నారు.

పాడేరు నియోజకవర్గం ఇంఛార్జి మార్పు అవాస్తవం

విశాలాంధ్ర - చింతపల్లి : రాజకీయ నాయకుడు కాని, పార్టీలో లేని వ్యక్తికి తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా నియ మిస్తారంటూ పత్రికలలో వచ్చిన వార్తలో వాస్తవం లేదని, ఆ వార్తను చూసి పార్టీ శ్రేణులు అభద్రతాభావానికి గురికావద్దని తెదేపా చింతపల్లి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, పలువురు పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని కష్ట నష్టాలు ఒడిదుదుకులను తట్టుకొని పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పనిచేసిన, చేస్తున్న ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారన్నారు. అటువంటి నాయకులలో మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి నేడు నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఉన్నారన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పార్టీని విజయ తీరాలకు చేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్న నాయకులు ఎందరో ఉన్నారన్నారు. ఏళ్ల తరబడి పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తుంటే నాయకులు కాని వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు తప్పుడు వార్తలు రాయించుకుని పార్టీ శ్రేణులను అభద్రతా భావానికి గురి చేయడం తగదన్నారు. రాజకీయంగా పైకి రావాలి అని కాంక్షించే వారు ఎవరైనా రాజకీయాలలోకి రావచ్చుని, పార్టీల కోసం పనిచేసే కార్యకర్తల అభిమానం, పార్టీ అధిష్టానం వద్ద గుర్తింపు పొందిన తరువాత పదవుల కోసం ఆశించడం తప్పు కాదన్నారు. కానీ అటువంటి పరిస్థితులు లేని వ్యక్తులను, కనీసం రాజకీయ తెరంగేట్రం చేయని ఉద్యోగులను ఇతర వృత్తులలో వారి పని వారు చేసుకుంటున్న తరుణంలో తెదేపా ఇంచార్జ్‌గా నియమిస్తారంటూ దినపత్రికలలో వారి ఫోటోలతో ప్రచురించడం పార్టీ శ్రేణులను అభద్రతా భావానికి గురి చేయడంతో పాటు ఉద్యోగాలు చేస్తున్న ఆ వ్యక్తులకు వారి ఉన్నతాధికారుల చెంత చివాట్లకు గురి చేసేదిగా తయార వుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. పాడేరు నియోజకవర్గంలో తెదేపా ఇన్చార్జిగా గిడ్డి ఈశ్వరి కొనసాగుతున్న విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తించాలని, ఇంతవరకు పార్టీలోకి రాని రాజకీయాలలో ప్రమేయం లేని వ్యక్తులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారని వచ్చే వార్తలు నమ్మవద్దని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బేతా నాగు, గబులంగి అప్పారావు, దేవుడు బాబు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో శోభాయాత్ర

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రమైన ఎస్. రాయవరం లో సమరత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హిందూ ధార్మిక మహా సమ్మేళనం పేరుతో శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం నూకాంబిక ఆలయం నుండి గ్రామంలోని పలు వీధుల్లో కోలాటాలు భజన బృందాలతో తిరగడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అభినవ వివేకానంద బిరుదాంకితులు శ్రీ కృష్ణ చరణానంద భారతీ స్వామి హిందూ ధార్మికతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్, జిల్లా సంయోజిక్ కొండయ్య, జిల్లా ధర్మ ప్రచారక్ నక్కా సత్యనారాయణ, సమన్వయ కర్తలు పోతు రంగారావు, లలిత, వీరబాబు, శ్రీహరిరాజు, జగతా శ్రీను మైలపల్లి శ్రీనివాస్, సోమిరెడ్డి రాజు, పులి సత్తిబాబు పాల్గొన్నారు.

కోళ్లు మృతితో గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని బైలుపూడి గ్రామంలో నాగమ్మ చెరువులో సుమారు 400 మృతి చెందిన కోళ్లను ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని వైకాపా నాయకులు గుమ్మాల తారకేష్ శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేపల వేలం పాట పాడిని యజమాని వీటిని కోళ్ల చెరువులో వేశారన్నారు. రైతులు పశువులు కు నీటిని ఇక్కడే పెడతారని గ్రామానికి సమీపంలో ఈ చెరువు ఉన్నందువల్ల గ్రామంలో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. దీంతో ప్రజలు వాసన భరించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని దీనివల్ల అంటూ వ్యాధులు ప్రభాలే అవకాశం ఉందని అన్నారు ఈ విషయమై పంచాయతీ సెక్రటరీ విఆర్ఓ లకు ఫిర్యాదు చేశామన్నారు ఉన్నతాధికారులు స్పందించి చెరువులో మృతి చెందిన కోళ్లను తొలగించాలని కోరారు.

ఓటరు జాబితాల పరిశీలనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కోటవురట్ల : అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, అనర్హులును తొలగించడంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి అధికారులకు ఆదే శించారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఓటరు నమోదు పరిశీలపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితా తయారీలో తగు జాగ్రత్తలు తీసుకొని ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయడానికి సంసిద్ధులు కావాలన్నారు. మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు ఓటు తొలగింపు పై సమాచారం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, నియోజకవర్గ ఎన్నికల ఎన్నికల పరిశీలకురాలు రామలక్ష్మి, తహసిల్దార్ జానకమ్మ, ఎంపీడీవో కాశీ విశ్వనాథం, ఈవోపిఆర్‌డి, ఉప తాసిల్దార్ సోమశేఖర్, పిఆర్‌జెఈ వర్మ, హౌసింగ్ అధికారి జగదీశ్వరరావు, బి ఎల్‌వోలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్తలు పాటించాలి
జిల్లా డిఆర్ఓ దయానిధి

విశాలాంధ్ర - యస్.రాయవరం : ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అనకాపల్లి జిల్లా రెవిన్యూ అధికారి దయానిధి అన్నారు శనివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు బిఎల్ఓ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఇప్పటికే ప్రాథమిక ఓటర్లు జాబితా విడుదల అయిందని అయితే ఆ జాబితాలో వచ్చే అభ్యంతరాలను పరిశీలించేందుకు సమయం ఇవ్వడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా శనివారం వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఓటు నమోదు, తొలగింపు, అడ్రస్ మార్పు వంటి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేస్తున్నామన్నారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన ఓటర్ల జాబితా తయారు చేయడం 80 సంవత్సరాల దాటిన ఓటర్లు ను గుర్తిస్తున్నామని తెలిపారు. రూపొందించిన జాబితాను జనవరి 5వ తేదీన ఎలక్షన్ కమిషన్ విడుదల చేస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఈఆర్వో) రామలక్ష్మి తహసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, డిప్యూటీ తహసిల్దార్ శ్యామ్, ఈవో పి ఆర్ డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి ... లేకుంటే తీవ్రమైన చర్యలు
ఏఎస్ఓ సుబ్రమణ్యం

విశాలాంధ్ర - ఆనందపురం : ప్రతి పాఠశాల నియమాలకు నిబంధ నలకు అనుకూలంగా పని చేయాలని అలా నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్వ శిక్ష అభియాన్ ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం లో మండల విద్యాశాఖ అధికారి ఎస్ఎస్ పద్మావతి ఆధ్వర్యంలో ఆనందపురం ,పద్మనాభం ,భీమిలి ,మండలాల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో యు -డి.ఐ ఎస్ ఈ సిస్టమ్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. విద్యార్థుల వివరాలు డ్రాప్ అవుతున్న వివరాలను ఎప్పటికప్పుడు మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టీక, విద్యార్థులు తల్లిదండ్రులపై ఫీజులపై ఒత్తిడి లేకుండా,ఉపాధ్యాయులు, డిజిటల్ ల్యాబ్లు తరగతి గదులు వివరాలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి పాఠశాల నుండి నిర్దేశించిన తేదీ లోగా అన్ని నమూనాలతో కూడిన రికార్డులను అందించాలన్నారు. తప్పుడు రికార్డులు నమోదు చేస్తే కఠిన చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేస్తామని విద్యార్థులపై ఎట్టి పరిస్థితుల్లో ఫీజులు భారం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అప్పలనాయుడు, సర్వ శిక్షణ అభియాన్ ఏ ఎస్ ఓ గీత, ఆనందపురం పద్మనాభం భీమిలి ఎంఈఓ లు వరుసగా పద్మావతి, రమణ, శివరాణి ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని ఖండివరం గ్రామంలో శ్రీకాకుళం నైరా కాలేజీకి చెందిన బిఎస్సి అగ్రికల్చరల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులు షైక్ రిజ్వానా ఎన్ లలిత వై పుష్పసాయి జి.కావ్య జె.దీపికారాణిలు శనివారం రావేప్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీచోంగ్ తుఫాన్‌లో జరిగిన పంట నష్టాలు వాటిని కాపడవలసిన జాగ్రత్తలు పంటలకు వాడవలసిన ఎరువులు పై రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

జంట హత్య కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - చింతూరు : ఈ రెండో తేది జరిగిన జంట హత్య కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు అక్రమ సంబంధం తో పాటు ఆర్థిక లావా దేవీల క్రమంలో పథకం ప్రకారం హత్య చేసినట్టు మృతుడు శ్రీకాంత్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు చింతూరు సిఐ గజేంద్ర కుమార్ తెలిపారు. ఆ క్రమంలో హత్య చేసిన నిందితులు ఈ నెల 2 వ తేది నుండి తప్పించుకు తిరుగుతుండగా శనివారం ఆది నాగేంద్ర, మినప శ్రీను తప్పించుకునేందుకు చట్టి గ్రామంలో ఉన్నట్లు సమాచారం అందుకున్న మేరకు తాము శనివారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. చింతూరు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గజేంద్ర కుమార్ తెలిపారు. సమావేశంలో చింతూరు ఎస్సై శ్రీనివాసరావు తో పాటు మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు పాల్గొన్నారు.

మన్యం కవి రచయిత నూనె రమేష్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఐ.ఎస్ఓ గుర్తింపు పొంది ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేధిక ఆధ్వర్యంలోడిసెంబర్ 16,17 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్ధాల కన్వెన్షన్ హాలునందు నిర్విరామంగా 30 గంటలపాటు వరల్డ్ రికార్డ్ ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు అల్లూరి జిల్లా రేఖపల్లి గ్రామానికి చెందిన అల్లూరి జిల్లా జిల్లా శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ అధ్యక్షులు యువ కవి నూనె రమేష్ కు ఆహ్వానం అందినట్లు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ నిర్వహణలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో పాల్గొనటం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు సహకరించిన శ్రీశ్రీ కళావేధిక అంత ర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్‌కు జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి కి జాతీయ అధ్యక్షురాలు చిట్టెలలితకు ధన్యవాదములు తెలియజేసారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల తక్షణమే నిర్మించాలి : ఆదివాసి జేఏసీ



విశాలాంధ్ర - దేవీపట్నం : మండల కేంద్రం ఇందుకూరు పేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదులు భవనాలు తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు తక్షణమే నిర్మాణ పనులు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి మండల కేంద్రంలో అన్ని మౌలిక వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు నిర్మించాలని ఉన్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంతో ఎప్పటికీ రెండు సంవత్సరాల పూర్తి కావస్తున్న కళాశాల భవనాలు పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర మాట్లాడుతూ... గతంలో తాత్కాలికంగా తరగతులు జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గారిని కలిసినప్పుడు కళాశాల భవనం మంజూరైనదని తెలియజేసి ఇప్పటికీ సంవత్సరం పూర్తిగావస్తున్న కళాశాల భవన నిర్మాణాలు పూర్తి చేయకపోవడం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. కావున తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కళాశాల భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రం ఎస్ రాయ వరంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్స వాల్లో భాగంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం అన్నసామారాధన సందర్భంగా గ్రామంలోని భక్తులు వచ్చి అన్న ప్రసా దాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్టులను సవరించకపోతే ఆందోళన కార్యక్రమాలు : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ లిస్ట్‌లో ఇంత గందరగోళ పరిస్థితి ఏనాడు చూడలేదని అనకాపల్లి పార్లమెంటు పరిధిలో 79559 ఓట్లు తొలగించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వం రావు ఎన్నికల కమిషన్ పై మండి పడ్డారు. శనివారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి 5 లక్షల దొంగ ఓట్లు తెలుగు దేశం పార్టీ హైదరాబాదులో ఒక సంస్థకు అప్పగించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసున్నారని ఆరోపణ చేసిన ఏ ఒక్క విషయాన్ని కూడా నిరూపించలేకపోయారని ఆ అబద్ధపు ప్రచారాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఓట్లను అన్ని నియోజక వర్గాల్లో వైసిపి మంత్రులు చోట మోట నాయకులతో కలిపి సచివాలయాల సిబ్బందితో దొంగ ఓట్లు నమోదు కుట్ర పన్నారని నాగ జగదీష్ అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కేకేవి ఏ నారాయణరావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 5000 నుండి 20,000 వరకు జీరో డోర్ నెంబర్ తో వందల సంఖ్యలో ప్రతి చోటా నమోద చేశారని రెండు మూడు బూత్ లో డబుల్ ఎంట్రీలు వలస వెళ్లినవారు, చనిపోయిన వారు పేర్లతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆధార్ కార్డులు రేషన్ కార్డులు డూప్లికేట్లు కార్డులు చేయించి ఎన్నికల్లో లబ్ధి పొందారని, అదే విధంగా రానున్న శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత రావడంతో ఈ దొంగ ఓట్లతో ఎలాగైనా అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కు తున్నారని, దీనికి ప్రభుత్వ యంత్రాంగం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సహాయంతో ఇటువంటి కుట్రలు కుయుక్తులతో దొంగ ఓట్లు నమోదు చేయించారని నారాయణ రావు అన్నారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు మాట్లాడుతూ ఓటర్ లిస్టులు గత నెల రోజుల నుండి ఓటర్ వెరిఫికేషన్ కు ఎన్నికల కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇస్తూ దొంగ ఓట్లను తొలగించాలని, చనిపోయిన వారు, వలస పోయిన వారిని, డబుల్ ఎంట్రీలు, ఒకే డోర్ నెంబర్ తో వందల సంఖ్యలో ఉన్న ఓట్లను తొలగించి సరియైన ఓటర్ లిస్టులను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని ఎన్నికల అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల కమిషన్ అన్న భయం లేకుండా ఉన్నదని, ఓటర్ ప్రభుత్వ అధికారుల పాత్రను గుర్తించి వారిని సస్పెండ్ చేస్తున్న భయం లేకుండా వాలంటీరీలో సహాయంతో అధికార పార్టీ సభ్యులు ఆదేశాలతో బిఎల్‌వోలు పని చేస్తున్నారని క్షేత్ర స్థాయిలో తప్పులను సవరించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వ హిస్తామని సక్రమమైన ఓటర్ లిస్టులో డిసెంబర్ 15వ తేదీ నాటికి అవకతవకలన్నీ గుర్తించి ఇచ్చిన ఫిర్యాదుల సరిచేసి నూతన ఓటర్ లిస్టులను ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి ఎన్నికల పర్యవేక్షకులు యువరాజ్ ఇటీవల రాజకీయ పార్టీలతో జరిగిన సమావేశంలో అనకాపల్లి పార్లమెంటులో 79559 ఓట్లు చని పోయిన వారివి, వలసలు, డబులు ఎంట్రీలు ఉన్నాయని చెప్పిన ప్రకారం చేస్తారని సవరణ చేసి లిస్టు ఇస్తారని ఆశిస్తున్నామని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధనాల విష్ణు చౌదరి కుప్పిలి జగన్మోహన్ బోడి వెంకటరావు కాయలు ప్రసన్న మల్ల గణేష్ పొలిమేర నాయుడు బుద్ధ భువనేశ్వరరావు బుద్ధ మహాలక్ష్మి నాయుడు సాలాపు నాయుడు దాడి వేణు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని చింతల పాలెం గ్రామం, సాయిబాబా గుడి వద్ద శుక్రవారం రాత్రి వాహనాలు ను,అదనపు ఎస్ఐ జె .నాగేశ్వరరావు, సిబ్బంది తనిఖీ చేస్తుండగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు రోడ్డు ప్రక్కన అనుమానస్పదంగా ఉండడంతో వారి యొక్క బ్యాగ్ లు తనిఖీ చేయగా 12 కేజీ ల గంజాయి మరియు 2 కేజీల హసిస్ ఆయిల్ దొరికొనవి. ముద్దాయిలను స్టేషన్ తరలించి శనివారం కోర్టుకి హాజరు పరిచారు. డి ఎస్ పి ,పి. సుబ్బరాజు పర్యవేక్షణలో, సీఐ , రవికుమార్ విసరణ చేశారు .ఆయన మాట్లాడుతూ,వీరు ముగ్గురు వ్యక్తులుపై కేసు నమోదు చేసి విచారణ జరిపించిగా కేరళ రాష్ట్రం, కన్నూరు జిల్లా కు చెందినవారు అని వీరు పై కన్నూరు జిల్లా లో పలు పోలీస్ స్టేషన్ లో గంజాయి కేసులు ఉన్నాయని, పై ముగ్గురు వ్యక్తులు వారి యొక్క స్వస్థలం ఏరియా లో గంజాయి ని చిన్న చిన్న ప్యాకెట్ లు గా అమ్ముతుంటారు. అని అన్నారు. ముద్దాయిలను అడిషనల్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పర్చగా వారిని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడమైనదిఅన్నారు.ఈ కేసు లో గంజాయి సరఫరా చేసిన మిగిలిన నిందితులను కూడా త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుందని అన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చింతపల్లి : అల్లూరి సీతా రామరాజు జిల్లా : జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆదివాసీ విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ వంతల గోపీనాథ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు లకే వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి వంతల సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి వీరన్నపడాల్ విచ్చేశారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్పవృక్షం వంటి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపేందుకు సోనియాగాంధీ చేసిన కృషిని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాకు 77వ జన్మదినోత్సవానికి ఆ రాష్ట్ర ప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. అటువంటి సోనియా గాంధీ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకునే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాగిన కృష్ణపడల్, మొట్టడం బాలరాజు, గెమ్మెల్లి బొజ్జన్న, రీమల, కొర్ర మోహన్‌రావు, పెనుమాల కాంతమ్మ, వంతల సత్య నారాయణ, వంతల గోవర్ధన్, గెమ్మెల సింహాచలం, రాంచందర్, సింహాద్రి, రామకృష్ణ, అప్పారావు, అగ్గిరాముడు, చిన్నారావు, శ్రీను, వెంకట్, లింగరావు, సూర్య నారాయణ, రాజు, ఆనంద్ పాల్, రమేష్, చంటి, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

సెయిల్ సహకారంతో బి ఎఫ్-3 తక్షణం ప్రారంభించాలి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : విశాఖ స్టీల్ యాజమాన్యం సెయిల్ సహకారంతో బిఎఫ్-3 తక్షణం ప్రారంభించాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి డిమాండ్ చేశారు. నేడు ప్లాంట్ లో స్టీల్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యు రామస్వామి మాట్లాడుతూ స్టీల్ సిఐటియు అభ్యర్ధన మేరకు సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ సెయిల్ చైర్మన్ కి లేఖ రాసి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం చేసిన అభ్యర్ధనను పరిగణలోనికి తీసుకొని పూర్తిస్థాయి ఉత్పత్తి చేసేందుకు సహకరించాలని ఇది ప్రభుత్వ సంస్థలైన సెయిల్ మరియు ఆర్ఐఎన్ఎల్ లాభదాయకం లేఖలో వివరించారు. ప్రభుత్వం కూడా ఈ ప్రతిపాదనను ఆమ్మదించాలని ఆయన కోరారు. కనుక ఈ అభ్యర్ధను విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పరిగణలోకి తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టే విధంగా తమ కార్యాచరణను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. దీని కోసం ప్రభుత్వ సహకారాన్ని కూడా యాజమాన్యం అర్థించాలని ఆయన అన్నారు. కనుక ఇప్పటికైనా బ్లాస్ట్ ఫర్నిస్-3 తక్షణం ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ స్థానిక స్టీల్ యాజమాన్యం ప్రభుత్వానికి, బ్యాంకులకు చెల్లించవలసిన డబ్బును సకాలంలో చెల్లిస్తున్నారు. అని ఆయన అన్నారు. కానీ దీనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా వారిని మనోవేదనకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ పరిణామాలు ప్లాంట్ అభివృద్ధికి అడ్డుగా ఉంటాయని ఆయన అన్నారు. కనుక యాజమాన్యం తన వైఖరిని మార్చుకోవాలని ఉత్పత్తిలో భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు వి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, యు వెంకటేశ్వర్లు, గంగాధర్, టివికె.రాజు, కెవి సత్యనారాయణ, డి.సత్యనారాయణ, బి.మధుసూదన్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ ఉద్యమం స్ఫూర్తితో మతోన్మాదాన్ని నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - కోటవురట్ల : నాటి దేశ నాయకులు సమయస్ఫూర్తితో ఐక్యతతో చేసిన జాతీయ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాదాన్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటరమణ అన్నారు. శనివారం మండలం కేంద్రంలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వద్ద జయహో రెండవ జాతీయ సమ్మేళనం పోస్టర్లును నాయకులు ఆవిష్కరించారు. అంతకుముందు గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వి. రమణ మాట్లాడుతూ ఈనెల 19న నెల్లూరులో జరిగే జయహో రెండవ జాతీయ సమ్మేళనం కార్యక్రమానికి హిందూరీ ముస్లిం అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జైహో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకూ,మతోన్మాదాల్ని నిర్మలించెందుకు జాతీయ స్థాయిలో నిర్మాణమౌవుతున్న జయహో ఉద్యమాన్ని ప్రతి ఒక్కరు బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జైహో రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి వెంకటరావు, బిసి నాయకులు ఎల్లపు కుమార్ రాజా, ముస్లిం ప్రతినిధి షేక్ ఖాషీమ్, మండల కో-ఆప్షన్ సభ్యులు బాషా, దళిత నాయకులు నడింపల్లి నూకరాజు జగన్నాథం, జె.ప్రసాద్, మస్తాన్, శ్రీరామమూర్తి, లోవరాజు పాల్గొన్నారు.

మద్దులబంధ పాఠశాల పరిస్థితి ఏమిటీ : వనుగు త్రినాథ్

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలం గెమ్మెలి పంచాయతీ మద్దుల బంధ గ్రామంలో పాఠశాల శిదిలం అయి మూడు సంవత్సరాలు అవుతున్న స్వయన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మద్దుల బంధ లో పర్యటన చేసి హామీ ఇచ్చిన పాఠశాల పనులు జరగడం లేదు మద్దుల బంధ పాఠశాలల్లో సుమారు 30 మంది పిల్లలు వరకు విద్యాను అభ్యసిస్తున్నారు వర్షాలు వస్తే బడికి సెలవు దినంగా ప్రకటించే పరిస్థితి ఉంది అన్నారు గ్రామస్తులు, ఎన్ని మార్లు దరఖాస్తు పెట్టిన, న్యూస్ పేపర్స్, మీడియాలో వచ్చిన ఈ సమస్యపై అధికారులల్లో సరైన స్పందన లేదన్నారు ప్రభుత్వం నేడు నాడు అంటుంది కానీ నాడు శిదిలం అయినా బడి నేడు సమస్య పరిష్కారం అవడానికి ఏంటి నిర్లక్ష్యం తగదు అన్నారు ఇప్పటికైనా మద్దులబంధ పాఠశాలకు పునాది పడాలి పనులు జరగాలని వనుగు త్రినాథ్ అన్నారు.

తామరం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర - మాకవరపాలెం : 2024 మార్చిలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ రవి పఠాన శెట్టి సందర్శించారు. దీనిలో భాగంగా మాకవరపాలెం మండలం తామరంలోని పోలింగ్ స్టేషన్ సందర్శించారు. కార్యక్రమంలో జీపిఆర్, ఈపిఆర్, మరియు కొత్తగా ఓటర్లుగా నమోదు అవుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు శనివారం ఆఖరి తేదీ కావడంతో వచ్చినటువంటి దరఖాస్తులను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిపిఆర్ డేటాలో ఎక్కువ తేడా ఉన్న పోలింగ్ స్టేషన్లో ప్రత్యేకంగా విశ్లేషించి డేటాను సమర్పించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో సీతామాలక్ష్మి ఎంఈఓ పిఎస్ఎన్ మూర్తి మరియు బిఎల్వోలు ఉన్నారు.

దానప్ప తల్లి అమ్మవారి సారె భారీ ఊరేగింపు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87 పరిధిలో గల వడ్లపూడి కాలనీలోగల దుగ్గపువాని పాలెం గ్రామంలో వెలిసి ఉన్న దానప్పతల్లి అమ్మవారి కి సారీ మరియు ముర్రాట కార్యక్రమం శనివారం ఉదయం 7.30 నిమిషాల నుండి వడ్లపూడి కాలనీ మరియు దుగ్గపువాని పాలెం మరియు కాశీ పాలెం మరియు కణితి మరియు కాలనీ లో ఉన్న వివిధ గ్రామాలు భక్తులు 108 కలశలు మరియు 508 వందల రకాల స్వీట్స్ తో ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు మరియు భక్తులు పాల్గొని ఊరేగింపుగా అమ్మవారి గుడికి చేరుకొని పూజా కార్యక్రమంలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మరియు గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం "భారీ అన్న సమారాధన" ప్రారంభించారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమాలన్నీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపబడింది. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కశింకోటను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - కశింకోట : ఇటీవల తుఫాను కారణంగా ధ్వంసమైన వరి పంటలకు నష్ట పరిహారం అందించే విధంగా కశింకోటను కరువు మండలంగా ప్రకటించాలని మండలంలోని సర్పం చులు, ఎంపీటీసీలు తీర్మానం చేశారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ కలగాని ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలో ఉన్న సమస్యలపై చర్చించారు. తాళ్లపాలెంలో సుమారు 400 పైపులైన్లు బిగించడం జరిగింది పనులు కూడా పూర్తి చేసిన తాగునీరు మాత్రం వేరుగా నుంచి ప్రారంభమైన దాటాలను లేవని గ్రామీణ మంచినీటి విభాగం ఏ ఈ పావని కి వివరించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని ఐదుల్చారు. అలాగే కసింకోట మండల కేంద్రంలో మురుగు నీటితో కూడిన తాగునీరు సరఫరా అవుతుంది అని ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం పట్ల ఎంపీటీసీ ఎర్రపు సూక రత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ... బి అధికారులను ప్రశ్నించారు. అచ్యుత్ సర్పంచ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు జరిగాయని దానికి సంబంధించి బిల్లులు చెల్లించలేదని ... జడ్పిటిసి దంతు లూరి శ్రీధర్ రాజు మాట్లాడుతూ మండలంలో సమస్యలన్ని సత్వరమే పరిష్కారం దిశగా అధికారులంతా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, ఎండీవో రవికుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ ప్రభావతి లను సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, ఎంఈఓ చిట్టిబాబు, ఇంచార్జ్ తహసిల్దార్ సురేష్ నాయుడు, పంచాయతీరాజ్ డిఇ వేణు గోపాలరావు, ఇరిగేషన్ ఏఈ హసు మంతరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో వాలంటీర్స్‌కి సన్మానం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం ఆనందపురం గ్రామ సచివాలయంలో మ్యాజిక్ బస్ ఆర్గనైజేషన్ వారు ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలంలో స్వచ్ఛందంగా మ్యాజిక్ బస్ తరుపున వాళ్ళు సమాజంలో సర్వీస్ చేస్తున్నందుకు మ్యాజిక్ బస్ వాళ్లు సర్టిఫికెట్స్ ఇచ్చి సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ వంకల లక్ష్మి, ఎక్స్ కోఆపరేటివ్ అధ్యక్షులు సూరిబాబు, ఎంపీటీసీ రమాదేవి, ఎక్స్ ఎండోమెంట్ చైర్మన్ రెడ్డి బాబు స్కూల్ చైర్మన్ అప్పలనాయుడు కొట్టడా సత్య మూర్తి, జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముదనల శ్రీను, పాల్గొని మ్యాజిక్ బస్ వాలంటీర్స్ సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో మ్యాజిక్ బస్ ప్రోగ్రాం మేనేజర్ కందిపల్లి ఆనంద్ ట్రైనింగ్ కం మోనిటరింగ్ ఆఫీసర్ దూడ. రమేష్ శంకర్రావు యూత్ మెంటర్స్, రమణమ్మ, ఆదిలక్ష్మి, దుర్గ, రమ్య, శారద, యమున సాయి కుమార్, సైదమ్మ, భవాని పాల్గొనడం జరిగింది.

ఓటర్ల సంఖ్యను బట్టి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య ను బట్టి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఫోరం ఫర్ బెటర్ చోడవరం ఓ ప్రకటనలో అధికారులను కోరుతున్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో రెండేసి ఓట్లు వేయవలసి ఉంటుంది అని, అందులో సమయాభావం కారణంగా పోలింగ్ కేంద్రాలు విస్తరిస్తే పోలింగ్ శాతం పెరగ వచ్చునని తెలిపారు. చోడవరం మండలంలోని లక్ష్మీపురం, గోవిందపురం, వి.ఎస్. పేట తదితర గ్రామాల్లో స్త్రీ, పురుష ఓటర్లు అధికమవ్వడంతో ప్రతీ సారి ఎన్నికల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలియజేశారు. కావున ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు సాధారణ ఓటరు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాలు విస్తరించవలసినదిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ అధ్యక్షుడు డి.ఎస్.ప్రసాద్(అర్చ్), కార్యదర్శి బి.ఎస్. గోవింద, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోతులమయంగా రహదారులు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారాలమ్మ ఘాట్ నుంచి సీలేరు ఆర్వీనగర్ వరకు గల అంతర్రాష్ట్ర రహదారి పెద్ద గోతులమయమై వాహనదారులకు ప్రాణసంకటంగా మారిందని, ఆర్అండ్‌బి అధికారులు కనీసం గోతులు కప్పే పనులు పూర్తి చేయాలని, కనీసం గోతులు పూడ్చాలని డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్ కోరారు.

మించౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : ఇటీవల రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాను వలన రాష్ట్రంలో చేతికి వచ్చిన పంటలు అన్ని నీట మునిగి పోయాయి అలాగే దేవరపల్లి మండలంలో కాయగూరలు రైతులు పూర్తిగా కుదేలు అయ్యారని ప్రభుత్వం మాటల్లో కాదు చేతల్లో రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బి.టి దొర పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం దేవరపల్లి నాగయ్యపేట మారేపల్లి వెంకటరాజపురం రైతులతో కలిసి తుఫాను వలన నష్టపోయిన కాయగూర తోటలు, వరి, చెరుకు పరిశీలించిన అనంతరం వెంకన్న మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను వలన వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన పంటలు తీవ్ర నష్టం వచ్చిందని వీటిని అగ్రికల్చర్ అధికారులు గుర్తించడం లేదన్నారు, ... రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ... ప్రభుత్వం వెంటనే అధికారులను రైతుల వద్దకు పంపించి నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి

విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీ పుడిగి. దేముడు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పూర్వ సహ అధ్యక్షులు శెట్టి. రాంబాబు, అనంతగిరి మండల గౌరవ అధ్యక్షులు శ్రీ శెట్టి. లక్ష్మణ ఆధ్వర్యంలో శివలింగపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల ఆవరణలో చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ... 1912 జూలై 1న లక్ష్మయ్య జన్మించారు. ... 1947లో రాష్ట్ర మహాసభలను నిర్వహించి ఆంధ్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ను ఏర్పాటుచేశారు ... 1962లో లక్ష్మయ్య గుంటూరు జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. 1968లో ఆరే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ... ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ శెట్టి. సుబ్బారావు, అనంతగిరి ప్రధాన కార్యదర్శి చిట్టి సింహాచలం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బికె నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండలం ఆర్వీనగర్‌లో నిర్మాణం జరుగుతున్న రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణాన్ని పంచాయతీ రాజ్ జెఇ జ్యోతిబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

సన్ ఇన్స్టిట్యూట్లో ఘనంగా కేక్ మిక్సింగ్ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : అన్ని పండుగల సమ్మేళనమే భారతదేశ గొప్పతనమని సన్ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాన్సి పేర్కొన్నారు. శనివారం రాత్రి సన్ క్యాంపస్ లో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని 'కేక్ మిక్సింగ్ గ్రేప్ స్టాంపింగ్' వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్, చెర్రీస్, జీన్ తదితర పదార్థాలతో భారీ కేకును మిక్సింగ్ చేసేందుకు విద్యార్థులు పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ ట్రీ తోపాటు విద్యుత్ కాంతుల నడుమ క్రిస్మస్ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షతో విద్యార్థులు ... ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రాడిసన్ బ్లూ హోటల్ జీఎం అభిషేక్ పాల్, డైరెక్టర్ ఆఫ్ సేల్స్ రాజ్ కిరణ్, హెచ్‌ఆర్ మేనేజర్ రత్నకుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎఫ్ అండ్ బి సైదస్ గురుంగ్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీసరస్వతి విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని మంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్వరాజ్యం, సంకీర్త, సేవా సమితి అధ్యక్షుడు గొర్లెల శివరామకృష్ణ, గుండ్ర గంగ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ నాయకత్వంలో బాధ్యతలపై ఎడల్ గివ్ సర్వే

విశాలాంధ్ర - విశాఖ సిటీ : నిధులను అందచేసే ప్రముఖ సంస్థ ఎడెల్‌గివ్ ఫౌండేషన్, ఫైనాన్స్ మరియు ఎకనామిక్స్ లో మహిళలకు నాయకత్వం వహించే మార్గాల పై ఒక అధ్యయనాన్ని విడుదల చేసింది. భారతదేశంలో మహిళా నాయకత్వ బాధ్యతలలో నెమ్మదిగా కలుగుతున్న పురోగతిని నివేదిక తెలియచేసింది - నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన 2000 (కిరాతం) కంపెనీలలో కేవలం 100 కంపెనీలు మాత్రమే మహిళా సీఈఓలను కలిగి ఉన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రఖ్యాత జర్నలిస్టు ఫాయే డిసౌజా మరియు షమిక రవి, ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి, భారత ప్రభుత్వం, మధ్య అనధికార సంభాషణ ఉంది. ... ఈ నివేదిక కోసం 55 మంది మహిళా నిపుణులతో విస్తృతమైన ఇంటర్వ్యూలు చేశారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ... అలాగే ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పదవి చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయనకు జగతా శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ...

ఘనంగా వైఎస్ భారతిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలోని కిరసాని శ్యామ్ సుందర్ సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైఎస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ వీసీ, ఉత్తరాంధ్ర కేపీసీ చైర్మన్ లజపతిరాయ్ పాల్గొని, గిరిజనులకు దీరలను పంపిణీ చేశారు. ... ఈ కార్యక్రమంలో ఏపీసీ డైరెక్టర్ కిరసాని రామదాసు చేస్తున్న సేవలను అభినందించారు. గిరిజనులు పాల్గొన్నారు.

ఆన్లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన ...

విశాలాంధ్ర - దేవీపట్నం : పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు దేవీపట్నం మండలం దేవారం గ్రామంలో ప్రజలకు వివిధ అంశాలపై శనివారం అవగాహన కల్పించినట్లు దేవీపట్నం స్టేషన్ ఎస్సై కె వి నాగార్జున తెలిపారు. ముఖ్యంగా మహిళలు ... ఆన్లైన్ మోసాలపై ... వాహనాలు ఇచ్చి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. ... ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా వ్యర్థ రసాయనాల దాటికి పెద్ద చెరువులో చేపలు మృత్యువాత

విశాలాంధ్ర - పరవాడ : ఫార్మా వ్యర్థ రసాయనాల దాటికి పరవాడ పెద్ద చెరువులోని మత్స్య సంపద మరోసారి మృత్యువాత పడింది. ఫార్మాసిటీ పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థ రసాయనాలు నేరుగా పెద్ద చెరువులో కలవడంతో చేపలు ఊపిరాడక పెద్ద మొత్తంలో మృతి చెందాయి. మృత్యువాత పడ్డ చేపలు శనివారం ఉదయం నీటిపై తేలియాడటం చూసి స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాంకీ యాజమాన్యం పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ... చేపల పెంపకం దారులకు తక్షణమే ఆదుకుని రాంకీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

బాధితులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రజా దర్బార్‌లో ఆర్థికసాయం కోసం వచ్చిన వారికి తన వంతు సొంత నిధులు వేటాయిస్తూ ప్రజా సేవక కేరాఫ్ గా ఎమ్మెల్యే వాసుపల్లి అండగా నిలుస్తున్నారు. 30, 31, 34, 36, 37, 38వ వార్డులలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న తన నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చే నిమిత్తం శనివారం నేరుగా ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ... మొత్తం 50 వేల రూపాయలు సహాయం అందజేశారు. ... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్, వార్డ్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇంచార్జ్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ కో-ఆప్షన్ జిల్లా సీనియర్ నాయకులు, ఆయా వైస్ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థిని ప్రసవం పై అధికారుల మౌనం

విశాలాంధ్ర - హుకుంపేట : స్థానిక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలిక వసతి గృహం లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని గర్భం దాల్చి హుకుంపేట ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవించిన సంఘటనపై పలువురు అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ప్రశ్నిస్తున్నారు. ... ఈ సంఘటనపై సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బాధిత విద్యార్థి కి న్యాయం చేయాలని ... తల్లిదండ్రులు వంతల భీమన్నకాంతమ్మలు కోరుతున్నారు.

అంధ బాలిక, వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని గుంటగన్నెల పంచాయతీ సోలాప్ గూడ గ్రామంలోని అందురాలైన కిలో కరుణ అనే బాలికకు వెంటనే వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా కన్వీనర్ సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు. ... ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య 55వ వర్ధంతి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు ఇంటి ఆవరణలో మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ పితా మహుడు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య గారి 55 వ వర్ధంతి ఘన నివాళులు అర్పించారు. ... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ... గోవింద్ చిన్నయ్య రఘుమణి మత్స్య రాజు సుబ్బారావు రాజేంద్రప్రసాద్ గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి సతీమణి భారతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చింతపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి జన్మదిన వేడుకలను చింతపల్లిలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఆయన సతీమణి చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ జల్లి హలియా రాణి దంపతులు పలువురు విద్యార్థిని విద్యార్థులతో కలిసి భారతి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ... ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : తుని రోటరీ క్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రోటరీ యువజనోత్సవాలు (రంగం) కార్యక్రమం ముగింపు స్థానిక ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈసందర్భంగా 40పాఠశాలలు, 10 కాలేజీలు, 23ల మంది విద్యార్థులతో 14 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన 280 మంది విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాఘురాం సుబ్బారావు, రంగం చైర్మన్ ఏ.ప్రసాద్, సహేచ్ మంగరాజు తదితరులున్నారు.

శబరిమల బయలుదేరిన కన్నె స్వాములు

విశాలాంధ్ర - కశింకోట : కశింకోట గ్రామంలో 45 రోజులుగా మండల దీక్ష చేపట్టిన 18 మంది కన్నె స్వాముల ఆశ్రమ గురుస్వామి పేరే రామకోటేశ్వరరావు 32 సంవత్సరాలుగా హరిహర సుతుడయ్యప్ప స్వామిని ఎంతో ప్రాధాన్యతతో కొలుస్తూ 18 మంది కన్నె స్వాములను దీక్ష ధారులు ఎంతో నియమనిష్టలతో చేపట్టారు. ... అయ్యప్ప స్వామి నామ సంకీర్తన ఇరుముడితో బయలుదేరి ... 18 మంది కన్నె స్వాములు దీక్ష ఈ విధంగా ప్రారంభించడం ఎంతో అభినందనీయమని స్థానిక భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జగన్‌పైనే పోటీ చేస్తా : తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : తన ఓటు హక్కును తక్షణమే పునరుద్ధరించాలని లేదా డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయా లని.. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లి కార్జున లేని కారణంగా కే.మోహన్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కు శనివారం కలెక్టరేట్ లో విజ్ఞప్తి చేసినట్టు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ... కరమన్నారు. ఈ క్రమంలోనే తను జిల్లా ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జాతీయ మానవ హక్కుల కమిషన్నకు కూడా ఫిర్యాదు చేశానని తెలిపారు. జగన్ పైనే పోటీ చేస్తా: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని ఆ భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఓట్లను తొలగించారని ఆరోపించారు. ... ప్రసాదించిన ఓటు హక్కును తిరిగి సాధిస్తాననీ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇక జగన్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారో తేల్చుకోవాలని.. విశాఖ నుంచి పోటీ చేసినా పులివెందుల నుంచి పోటీ చేసినా తాను జగన్ ను ఎన్నికలలో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.